నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం
27 జూన్ 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల





- బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తా
- ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట
- షెడ్యూల్డ్ కులాల సమగ్ర అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి
- వికలాంగులకు ప్రత్యేక పాఠశాలలు, హాస్టళ్లు, స్కాలర్‌షిప్‌ల మంజూరుకు చర్యలు
- మంత్రిగా డాక్టర్ డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి బాధ్యతలు స్వీకరణ
- మూడు ముఖ్యమైన దస్త్రాలపై సంతకాలు
- శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు

# నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీట రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. రాష్ట్ర సచివాలయం మూడవ భవనం మొదటి అంతస్థులో కుటుంబ సభ్యులతో పాటు నియోజకవర్గ యువ నేత దామచర్ల సత్యతో కలిసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాంఘిక సంక్షేమ, వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమ, గ్రామ సచివాలయ, వాలంటీర్ల శాఖ మంత్రిగా బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి అప్పగించిన ప్రజా సంక్షేమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని మంత్రి తెలిపారు. ప్రకాశం జిల్లా శింగరాయకొండలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయల సంస్థ ఆధర్యంలో నడపబడుచున్న డా. బి.ఆర్. అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆర్ట్స్ గ్రూప్ సి.ఈ.సి (80 సీట్స్)తో పాటు ఎం.పి.సి 40 సీట్స్, బైపీసి 40 సీట్స్ అదనంగా మంజూరు చేస్తూ పైలట్ ప్రాజెక్ట్ క్రింద బాపట్ల జిల్లా నాగులపాలెం బాలికల గురుకుల విద్యాలయంలో పాఠశాలకు సరఫరా చేయబడిన కూరగాయలు, పండ్లు, గ్రుడ్లు మొదలగు సామగ్రి తాజాగా విద్యార్థులకు అందించేందుకు అనువుగా కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌ను మంజూరు చేస్తూ, అదేవిధంగా విద్యార్థులకు వేడి నీటిని అందించేందుకు పాఠశాలలో సోలార్ వాటర్ హీటర్ సౌకర్యం కూడా కల్పిస్తూ మూడు ఫైల్స్‌పై మంత్రి సంతకాలు చేశారు. ఈ రెండు పైలట్ ప్రాజెక్టుల ఫలితాల ఆధారంగా రాష్ట్రమంతా వీటిని విస్తరింప చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. షెడ్యూలు తెగలకు చెందిన



విద్యార్థులకు ఫీజులు మంజూరు చేయడంలో సాంఘిక సంక్షేమ శాఖ నోడల్ శాఖగా పనిచేస్తుందన్నారు. ఆగిపోయిన ఫీజు బకాయిలను చెల్లించడానికి బడ్జెట్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని మంత్రి అన్నారు. 2023-24 సంవత్సరానికి వివిధ పథకాలు ద్వారా ఉన్న బకాయిలను విలేకరులకు మంత్రి వివరించారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌ల పథకం కింద మొత్తం రూ.2,505.56 కోట్లు ఉండగా ఎస్సీ విద్యార్థులకు రూ.131.82 కోట్లు వసతి నిర్వహణ రుసుము కింద బకాయిలు మొత్తం రూ.895 కోట్లు ఉండగా ఎస్.సి విద్యార్థులకు రూ 90.00 కోట్లు హాస్టల్ బిల్స్ మొత్తం రూ.20.71 కోట్లు, పి.ఎం.ఈ.జి.వై పథకం కింద రూ.62.30 కోట్లు ఎన్.టి.ఆర్. విద్యోన్నతి పథకం కింద మొత్తం రూ 1.99 కోట్లు అంబేద్కర్ విదేశీ విద్యా పథకం క్రింద రూ.5.69 కోట్లు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం క్రింద రూ 60.10 కోట్లు,

మిగతా 3లో









## ప్రధాని మోడీతో టిడిపి ఎంపిలు భేటి

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశ ప్రధాని నరేంద్రమోడిని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులు మర్యాదపూర్వంగా కలిశారు. బుధవారం ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు రావల్సిన నిధులు, ప్రత్యేక హొదా, పలు అంశాల గురించి చర్చించారు. పార్లమెంట్ సభ్యులు లేవనెత్తిన అంశాలపై దేశ ప్రధాని నరేంద్ర మోడి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలియజేశారు. అనంతరం రెండోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంగా ఓం బిర్లాను కలిసి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.



8 లో...

## అనుమతుల్లేకుండానే వైకాపా కార్యాలయ నిర్మాణం: ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

# జనం పాతాళానికి తొక్కినా బుద్ధి రాలేదు

- మీ రాజకీయాలకు ఇక కాలం చెల్లింది
- ఏ మొహం పెట్టుకుని ప్రతిపక్ష హొదా కావాలంటున్నావు?
- సీఎం చంద్రబాబు వల్లనే మీకు అసెంబ్లీలో గౌరవం లభించింది
- క్రికెట్ టీం కాస్తా.. వాలీబాల్ టీం అవుతుంది జాగ్రత్త
- జగన్ వింత పోకడలపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం

**సూర్యప్రతినిధి ఒంగోలు**

మీ రాజకీయాలు మార్చుకోకుంటే క్రికెట్ టీం కాస్తా.. వాలీబాల్ టీం అవుతుంది.. జనం మిమ్మల్ని పాతాళానికి తొక్కినా ఇంకా బుద్ధి రాలేదు... అర్హత లేకుండా ఏ మొహం పెట్టుకుని ప్రతిపక్ష హొదా అడుగుతున్నారు.. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు ఆదేశాలతోనే అసెంబ్లీలో మీకు గౌరవం లభించింది. జగన్



బెదిరింపు రాజకీయాల కాలం చెల్లిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జగన్మోహన్ రెడ్డి వింత పోకడలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో ప్రతిపక్ష హొదా కోసం స్పీకర్‌కు రాసిన లేఖపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ ఘాటుగా స్పందించారు. జగన్‌ను జనం పాతాళానికి తొక్కేసినా బుద్ధి

మిగతా 3లో

## అనాధ శవ వైకుంఠ యాత్ర లో మున్సిపాలిటీ పాత్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రైలు ప్రయాణంలో అస్వస్థకు గురై జార్ఖండ్ రాష్ట్రంలోని గిరిడి గ్రామానికి చెందిన సైమన్ మరణించిన సంఘటన జూన్ 22న చోటు చేసుకుంది. ఈ క్రమంలో బాపట్ల ఏరియా వైద్యశాల శవపరీక్ష గది నందు భద్రపరిచి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించిన రాకపోవడంతో రైల్వే పోలీస్ వారు ఇక్కడే పూడ్చి పెట్టమని చెప్పగా మున్సిపల్ కార్మికులు చెత్త తరలించే ట్రాక్టర్ లో తీసుకువెళ్లి బృందావనం స్మశానం నందు పూడ్చిపెట్టారు. గడచిన మూడు రోజుల క్రిందట కాగితాలు వేరుకునే అనాధ శవాన్ని కూడా వాళ్లే పూడ్చిపెట్టారు.మున్సిపల్ కార్మికులకు అదనపు పని భారం పడుతుందని ఇలాంటి పనులు చేయటం వలన రాత్రి పూట నిద్ర పట్టటం లేదని అన్నం సహించట్లేదని వారి ఆవేదన వ్యక్తపరిచారు.

## రెవెన్యూ మంత్రికి జనతాదళ్ అధ్యక్షుని కృతజ్ఞతలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నూతన రెవెన్యూ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనగాని సత్యప్రసాద్ కు రాష్ట్ర జనతాదళ్ అధ్యక్షులు తాతా సాయి బాబు అభినందన సుమాంజలి తెలిపారు. బుధ వారం భట్టిప్రోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని,ఎన్డీఏ సారధ్యంలోని మీ ప్రభుత్వంలో పేద రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని సాయి బాబు కోరారు.1977 సంవత్సరం నుండి దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన భూములను పేద రైతులు అన్ని హక్కులతో సాగు చేస్తున్నప్పటికీ ఇటీవల కాలంలో ఆ పేద రైతులను తొలగించేందుకు గత ప్రభుత్వంలోని రెవెన్యూ,దేవాదాయ శాఖ మంత్రులు కుటిల ప్రయత్నాలు చేశారని,ఆ ప్రయత్నాలను నిర్మూలించి పేద రైతులను ఆదుకోవాలని సాయిబాబు ఈ సందర్భంగా కోరారు.

## మాదక ద్రవ్యాలతో బంగారు జీవితాలు నాశనం




నగరం, మేజర్‌న్యూస్ : యువత మాదక ద్రవ్యాల వాడకం అలవాటు చేసికొని బంగారు జీవితాన్ని నాశనం చేసికొంటోందని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక కళాశాలలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మా ట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ సేవనంతో పలు ఆరోగ్య సమస్యలతో, ప్రాణాంతకమైన వ్యాధులకు గురౌతున్నార న్నారు. అనంతరం పురవీధుల్లో మాదక ద్రవ్యాలు నిర్మూ లించాలని, డ్రగ్స్ అక్రమ రవాణా అరికట్టాలంటూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకరరావు, వైస్ ప్రిన్సిపల్ పూషడపు వెంకటనారాయణ, కార్యాలయ సూపరింటెం డెంట్ అమరేష్‌రెడ్డి, ఎన్‌సీసీ ఆఫీసర్, ఫిజికల్ డైరెక్టర్ వి. సాంబమూర్తి, అధ్యాపక, అధ్యాప కేతర సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బస్టాండ్ సెంటర్‌లోని గుంటలు పూడ్చివేత



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రమాద భరితంగా మారిన రెండు పెద్దగుంటలను ఎట్టకేలకు సంతనూతలపాడు పంచాయతీ వారు ఐరన్ ప్లేట్‌తో బిగించి పూడ్చివేశారు. ఈ ప్రాంతంలో తరచూ జరుగుతున్న ప్రమాదాలపై పంచాయతీ వారు దీనిపై తగు చర్యలు తీసుకోకపోవడంపై పలువురు నిరసన వ్యక్తం చేశారు. సంతనూతలపాడు ఎంపీడీవో ఎం. శ్రీహరి తక్షణమే సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లలో ప్రమాదాల గుంటలను పూడ్చివేయాలని పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్ మూర్తిని ఆదేశించారు. మండల బిజెపి నాయకులు దుంపా కోటిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని పత్రికల్లో ప్రచురించారు. ఇందులో భాగంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో రెండు గుంటలకు పెద్ద ఐరన్ ప్లేట్స్ బిగించారు. అదేవిధంగా బ్రహ్మంగారి గుడి సమీపంలో మరొక పెద్ద గుంటను కూడా ఐరన్ ప్లేట్‌తో బిగించారు. సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, పంచాయతీ కార్యదర్శి శ్రీరామూర్తిలు దీనిపై ప్రత్యేక చర్యలు గైకొన్నారు.

# డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తెలిసి తెలియని వయసులో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని నిజాంపట్నం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ బాబురావు విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన నిజాంపట్నంలోని అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం సందర్భంగా బుధవారం నిజాంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులతో గ్రామపురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మత్తు పదార్థాల అక్రమ రవాణా మరియు యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే అందులో నుంచి బయటికి రావటం కష్టమన్నారు. డ్రగ్స్ కు దూరంగా ఉండి జీవితాలు నాశనం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. ముఖ్యంగా అతి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని దుర బుద్ధితో వయసులో ఉన్న కాలేజీ విద్యార్థులకు అలవాట్లు చేస్తున్నారని. పొడిగంజాయి, పోయి చాక్లెట్ రూపంలో దొరుకుతుంది. ఇప్పుడు లిక్విడ్ రూపంలో కూడా దొరుకుతుందని తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని వేలకు వేలు ఖర్చు పెట్టి చదివించి పిల్లలకు మంచి మంచి ఉద్యోగాలు రావాలని వారు కలలు కంటుటే విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి జీవితం నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ అమ్ముతున్నట్లు గ్రామాలలో ఎవరికి తెలిసినా మాకు తెలియజేయాలని ఆయనతెలియజేశారు . పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివన్నారాయణ మాట్లాడుతూ డ్రగ్స్ వలన యువత చెడు మార్గాలలో పయనిస్తున్నారని ముఖ్యంగా 16 సంవత్సరాల పిల్లలు డ్రగ్స్ తీసుకుంటున్నారని ప్రతి ఒక్క పౌరుడు కూడా దీనిని అరికట్టాలని మరియు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీస్ వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు మన జీవితాన్ని ఛిద్రం చేస్తుంది: ఎస్సై



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మత్తు పదార్థాలు సేవించిన మానవ జీవితాలు చిద్రమైపోతాయని భట్టిప్రోలు ఎస్ ఐ కాసుల శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల విద్యార్థిని,విద్యార్థులతో బుధవారం పురవీధులలో ర్యాలీ నిర్వహించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు అంటే మత్తు పదార్థాలని తెలిసి తెలియకుండా మత్తు పదార్థాలకు బానిసలై 15 సంవత్సరాల వయసు కలిగిన యువత బానిసలై తమ భావితరాల మంచి భవిష్యత్తును పాడు చేసుకుంటు న్నారన్నారు. దీనిపై తల్లిదండ్రులే కాకుండా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి మన రాష్ట్రాన్ని మనమే బాగు చేసుకుని మన కుటుంబాలను మనమే సరి చేసుకోవాలని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు మాట్లాడుతూ పెద్దవాళ్ల దురలవాట్లు చూసి తెలిసి, తెలియని యువత సిగరెట్లతో ప్రారంభించి, మత్తు పదార్థాలైన గంజాయి,బ్రాందీ లాంటి వాటికి అల వాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుం టున్నారని, దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండేలా మనకు మనమే ఆరోగ్యవం తమైన జీవితాన్ని పెంపొందించుకోవాలనే విధానాన్ని అలవర్చుకో వాలని తెలియజేశారు.పురవీధులలో ర్యాలీ నిర్వహించిన అనంతరం భట్టిప్రోలు మెయిన్ బస్ స్టాండ్ లో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలకు వ్యతిరే కంగా నినాదాలు చేశారు.కార్యక్రమంలో భట్టిప్రోలు పోలీస్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు చెన్నా వెంకట ఉమా మహేశ్వరరావు,బెల్లంకొండ శ్రీనివాసరావు, అనూల్ హక్, చేబ్రోలు శ్రీనివాసరావు,మురళీధర్, సుబ్బారావు తదితర ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- సీఐ పసుపులేటి రామకృష్ణ**




వేమూరు,(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: యువత మత్తుపదార్థాలకు బానిసలై జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోవద్దని వేమూరు సిఐ పసుపులేటి రామకృష్ణ తెలియజేశా రు.మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రమైన వేమూరులో పాఠశాల విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు.ర్యాలీని ఉద్దేశించి విద్యార్థులతో సిఐ రామకృష్ణ మాట్లాడుతూ,యువత మత్తు పానీయాలకు బానిసలై తమ జీవితాలను వ్యర్థం చేసుకుంటున్నారని ఇటువంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండి మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు.ఈ సందర్భంగా నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఏఎస్ఐ దానయ్య,పోలీస్ సిబ్బంది, ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం యువత వల్లే సాధ్యం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: డ్రగ్స్ రహిత సమాజం యువత వల్లే సాధ్యమని బాపట్ల రూరల్ సిఐ హాజరత్ బాబు అన్నారు.కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం ,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ఐ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలలో శ్రీవివేకానంద విద్యార్థులు విజయకేతనం



పొదిలి, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ బోర్డు బుధవారం ప్రకటించిన ఇంటర్మీ డియేట్ ప్రథమ సంవత్సరం బెటర్ మెంట్ పరీక్షా ఫలితాలలో 464(ఎంపీసీ)ఎస్కే రబ్బానీ ముస్కాన్ రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్‌ను పొదిలి పట్టణ స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఎంపీసీ గ్రూప్‌లో ఎన్.పూజిత (463), కే.సాయి కృష్ణారెడ్డి(462), షేక్ మిస్బా హురైరా (459) సాధించారు. బైపీసీ ప్రథమ సంవత్సరంలో ఆర్.మధురాగిణి (434), జి మనస్విని (428), కే ఆదిలక్ష్మి (428),షేక్ సైనూర్ మిస్రీన్ (427) సాధించారు. సీఈసీలో ఏమ్ కావ్య (449), పి.అరవింద (446) సాధించారు. అత్యధిక మార్కులు సాధించి పొదిలి శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులను కళాశాల డైరెక్టర్ వై.వెంకటేశ్వ రరావు, కె.వి.రమణారెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.కృష్ణ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భవనం శ్రీనివాసరెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

- తెదేపాలో రైతులకు పెద్దపీట
- రైతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- రైతులకు లబ్ధి చేకూర్చండి
- అధికారులు రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలి
- బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వ్యవసాయ శాఖ అధికారులు అనునిత్యం నియోజకవర్గంలోని రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సదుపాయాలను రైతులకు సమకూర్చి పంటలు బాగా పండించే విధంగా కృషి చేయాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బుధవారం బాపట్ల వ్యవసా య మార్కెట్ యార్డు లో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు వ్యవసాయ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టపిట వేస్తుందని,రైతున్నలు లేనిదే దేశం అభివృద్ధి లేదన్న విషయాన్ని అధికారులు గ్రహించి రైతులకు మేలు చేకూర్చాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయని విత్తనాలు అందుబాటులో ఉంచి మద్దతు ధరకు రైతులకు విత్తనాలను అందజేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు స్పందించడం లేదని ఏ ఒక్క రైతు కూడా ఫిర్యాదు చేయకూడదని, ఏదైనా సమస్య ఉంటే విత్తనాల కొరత ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేసి విత్తనాలను అందుబాటులో ఉంచుదామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయని వాటి ద్వారా రైతులకు అన్ని సేవలు అందించాలని ఆదేశించారు.కౌలు రైతులకు కార్డులు అందజేసే విధానంలో జాగ్రత్తలు తీసుకొని మంజూరు చేయాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కౌలు రైతులు లేనిదే వ్యవసాయం చేసే వారు లేరని,కానీ పంట నష్టం వచ్చిన సమయంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని,వారికి అధికారులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అధికారులు పార్టీలకు అతీతంగా పని చేయాలని చెప్పారు. మండలాలలో వ్యవసాయ దారులతో సమావేశా లు ఏర్పాటు చేసుకొని రైతులకు ఉండే సమస్యలు పరిష్కరించాలని చెప్పారు.గత ప్రభుత్వంలో రైతు భరో సా కేంద్రాల ద్వారా అవినీతి అక్రమాలు జరిగాయి ఈ ప్రభుత్వంలో అలా జరిగితే ఏ ఒక్కరిని కూడా ఉపేక్షిం చేది లేదన్నారు. త్వరలోనే రైతు బజార్ కేంద్రాన్ని ప్రారం భం చేస్తామని చెప్పారు.విధి నిర్వహణలో అధికారులకు ఏదైనా సమ స్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సంబ ంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తాన ని హామీ ఇచ్చారు.వ్యవసాయ మార్కెట్ యార్డు లో తెదేపా ప్రభు త్వం పని చేసిన తాత్కాలిక ఉద్యోగులను తొలగించార ని త్వరలోనే వారిని విధుల్లోకి తీసుకుంటామన్నారు.

**సమస్యను పరిష్కరించాలి**

ఇరువురు వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ వర్షాకాలంలో అధికంగా వర్షాలు కురిసి పొలాలలో నిలుస్తున్న నీరు బయటకు వెళ్లేందుకు వీలు లేక పొలా ల్లోనే నిలుస్తున్నాయని,డ్రైనేజీలు అధ్వానంగా ఉండి తూటి కాడ అడ్డుపడడంతో మురుగునీరు బయటికి పోకుండా ఉంటుందని సమస్య పరిష్కరిం చాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులపై బాపట్ల నియోజక వర్గంలో ని మూడు మండల అధికారులు ఎమ్మెల్యే కి తెలియజేశారు.

## రోడ్లు అభివృద్ధికి సహకరించాలి

- మంత్రి జనార్ధన్ రెడ్డిని కోరిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలోని రోడ్లు అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రిబీసీ జనార్దన్ రెడ్డిని దర్శి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నేత లిడాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఏపీ సచివాలయంలో బుధవారం మంత్రివర్యులు జనార్దన్ రెడ్డిని కలిసి నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధిపై చర్చించారు. దర్శి నియోజకవర్గంలో రోడ్లన్నీ అద్వానంగా ఉన్నాయని సంబంధిత అధికారుల ద్వారా నివేదికలు తీసుకొని ప్రాధాన్యత క్రమంలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా రోడ్లను పూర్తి చేసేందుకు సహకరించాలని మంత్రివర్యులు జనార్దన్ రెడ్డిని దర్శి అభివృద్ధి ప్రదాత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మంత్రిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. దర్శి నియోజకవర్గంలోని అద్వానంగా ఉన్న రోడ్లపై త్వరలో ప్రతి పాదనలు తయారుచేసి పంపించాలని కోరినట్లు వివరించారు. దర్శి అభివృద్ధిలో భాగమైన రోడ్ల అభివృద్ధి ముఖ్యమైన అంశంగా ఆనాడు ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా ప్రజలకు దర్శి అభివృద్ధికి ఇచ్చిన హామీలలో భాగంగా నేడు మంత్రిని కోరడం జరిగిందన్నారు. అందుకు మంత్రిగారు సానుకూలంగా స్పందించడం పట్ల దర్శి ప్రజల తరపున మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ శాఖా మంత్రిగొట్టిపాటి రవి కుమార్, డాక్టర్ లక్ష్మితో పాటు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డా.నూకసాని బాలాజీ, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, కందుకూరు శాసనసభ్యలు ఇంటూరి నాగేశ్వరావు, సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్, చీరాల శాసనసభ్యులు ఎం.ఎం.కొండయ్య, జిల్లా టిడిపి యువనాయకులు దామచర్ల సత్య, మాజీ శాసనసభ్యులు పోతుల రామరావు, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, తెలుగుదేశం నేతలు, పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రులు స్వామి, జనార్ధన్‌రెడ్డిలకు నేతలు శుభాకాంక్షలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: తాడేపల్లిలోని సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా భాద్యతలు స్వీకరించిన డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖా మంత్రి బి.జనార్ధన్ రెడ్డిని కందుకూరు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, యువ నాయకులు తెలుగు దేశం పార్టీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దామచర్ల సత్యలు కలసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ మంత్రిత్వ శాఖలో సమర్ధవంతంగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా పోతుల రామారావు మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని బి.జనార్ధన్ రెడ్డిని కోరారు. పోతుల రామారావు వెంట పోతుల నరసింహారావు, పోతుల రాజేంద్ర ప్రసాద్, రావూరి సతీష్ బాబు, చదలవాడ వేణు, చిడిపోతు కోటేశ్వరరావు, వేంకటేశ్వర్లు, కామి నేని కోటేశ్వర రావు, కసుకుర్తి శ్రీధర్, పోతుల రామారావు ముఖ్య అను చరులు వున్నారు.

## రైతు బజార్ నిర్మాణానికి ఎమ్మెల్యే ఉగ్ర భూమి పూజ



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో రైతు బజార్ నిర్మాణానికి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్యెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి మార్కెట్ యార్డు నిధులు సుమారు 1.10 కోట్ల రూపాయల వ్యయంతో రైతు బజార్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. కనిగిరి వీధులలో ఇబ్బందులు పడుతూ అసౌకర్యానికి గురవుతున్న పట్టణ ప్రజలకు విముక్తి కల్పించేందుకు రైతు బజార్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో రైతు బజార్‌లో తక్కువ ధరలకే విక్రయించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతు బజార్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సిహెచ్ సాల్మన్ రాజు, టీడీపి నాయకులు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి ,రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మనేని వెంకటరెడ్డి, వివిఆర్ మనోహరరావు, ఐవి నారాయణ, బేరి పుల్లారెడ్డి, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, మూలే బాలిరెడ్డి, ఎమ్ చెంచిరెడ్డి, మన్నం సుబ్బయ్య, బ్రహ్మం గౌడ్, అచ్చాల రవి, సిహెచ్ తిరుపాలు, గుడిపాటి ఖాదర్, కె.ప్రసాద్, జంషీర్, షరీఫ్ తదితరులు ఉన్నారు.

## మంత్రి గొట్టిపాటి కోసం తిరుమలకు పాదయాత్ర



పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో భారీ మెజా రిటీతో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి, ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికు మార్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రేణిం గవరం నుండి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు పాదయాత్ర చేపట్టను న్నట్లు మాజీ ఎంపీ టీసీ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బోరెడ్డి ఓబుల్ రెడ్డి తెలిపారు. బుధ వారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలు గుదేశంపార్టీ అధికారంలోకి వస్తే, అలాగే గొట్టిపాటిరవికుమార్ గారికి మంత్రి పదవి ఇస్తే రేణంగివరం నుండి తిరుమల తిరుపతి దేవస్థాన ము వరకు పాదయాత్ర చేస్తాను అని మొక్కు కున్నట్లు తెలిపారు. పాదయాత్ర మొక్కు తీర్చు కోవడానికి జూలై 1వ తేదీన కొత్త పెన్షన్లు పంపిణీ చేసిన తర్వాత పాదయాత్ర ప్రారంబి స్తున్నట్లు ఓబుల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మిత్రు లు, శ్రేయోబిలాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

# అవినీతికి పాల్పడితే చర్యలు



- ప్రజా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: అధికారులు అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే లతన దృష్టికి తీసుకురావాలన్నారు. పేదలకు టిడిపి ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను వారికి అందేలా చూడాలన్నారు. బొట్లగూడూరు వైద్యాధికారిపై ఫిర్యాదులు అందాయని పనితీరు మార్చుకోకపోతే సెలవుపై వెళ్లాలని ఆదేశించారు. అగ్రిగోల్డ్ జామాయిల్ కర్రను అక్రమంగా తరలిస్తున్నారని కాపాడేందుకు పోలీస్, రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. జామాయిల్ ను అక్రమంగా తరలించిన వారిపై విజిలెన్స్ అధికారులతో ఎంక్వయిరీ వేపించడం జరుగుతుందన్నారు. ఇంటింటికి త్రాగునీరు అందించేందుకు పట్టణంలో ఏర్పాటు చేసిన పైప్ లైన్లు కొందరికి లోపల వేశారని కొంతమందికి ఇళ్ల ముందే రోడ్డుపైనే వేసారని దాంతో ప్రజలు నాన్న అగచాట్లు పడుతున్నారని సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని పలువురు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. మండలంలోని పలు గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాప్రతినిధులు తీసుకొచ్చారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, తాహసిల్దార్ సాకీర్ బాషా, ఎంపీడీఓ పుట్టారెడ్డి, మండలంలోని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేద ప్రజలు అభివృద్ధి, దర్శి అభివృద్ధికి సహకరించాలి



దర్శి, మేజర్‌న్యూస్: జిల్లాలోని పేద ప్రజలు అభివృద్ధికి దర్శి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరంజనేయ స్వామిని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీరాంజనేయ స్వామి బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో దర్శి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమినేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని అభినందనలు తెలిపారు. వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో బుధవారం మంత్రిగా స్వామి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ పాల్గొని మంత్రి సీనియర్ నాయకులు స్వామి ని అభినందించారు. ప్రకాశం జిల్లా కు కీలకమైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా అనుభవజ్ఞులు సీనియర్ నాయకులైన బాల వీరంజనేయ స్వామికి దక్కడం జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభిప్రాయపడ్డారు. పేద ప్రజల అభివృద్ధికి దర్శి ప్రాంతా అభివృద్ధికి మేలు చేకూరుతుందన్నారు. నన్ను ఒక సోదరిగా స్వామి దర్శి ప్రాంతా అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని హామీ ఇచ్చారన్నారు. జిల్లా అభివృద్ధికి దోహదపడే మంత్రి పదవులు మన స్వామికి మా బాబాయి రవికి అప్పగించిన ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి లలిత సాగర్ దర్శిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.



## మంత్రి స్వామిని కలిసిన
## కోటపాటి జనార్దన్ రావు

రాష్ట్ర సాంఘిక సంక్షేమం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన డోలా బాల వీరాంజనేయ స్వామిని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

- మేజర్‌న్యూస్, పామూరు

# డయేరియా నియంత్రణపై ప్రత్యేక దృష్టి



బాపట్ల, మేజర్‌న్యూస్: డయేరియా వ్యాప్తిని పూర్తి స్థాయిలో అరికట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ ఆదేశించారు. డయేరియా నిర్మూలనపై మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రజలలో అవగాహన కల్పించడంతోనే డయేరియా వ్యాప్తిని నిర్మూలించగలమని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదేళ్లలోపు చిన్నారులు డయేరియా సోకి ప్రతి ఏటా 5. 8 శాతం మృతి చెందుతున్నారని వివరించారు. గతేడాది జిల్లాలో 175 కేసులు నమోదయ్యాయన్నారు. ముఖ్యంగా చిన్నారులలో డయేరియా మరణాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని ఆదేశించారు. జిల్లాలో 1.16 లక్షల మంది చిన్నారులు ఉన్నారని, ఇంటింటికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. జూలై 1 నుంచి ఆగస్టు నెల చివరి వరకు డయేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. జూలై 15 నుంచి ఆగస్టు 16వ తేదీ వరకు అన్ని గ్రామాలలో ఆరోగ్య సమితి సమావేశాలు జరపాలన్నారు. శివారు కాలనీలలో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తాగునీరు కలుషితం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ శ్రీధర్ అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సరఫరా చేసే తాగునీరు ఎప్పటికప్పుడు పరీక్షించాలన్నారు. తాగునీటి చెరువులు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి ట్యాంకులు శుభ్రం చేసుకోవాలన్నారు. ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. వర్షాకాలం సమీపించినందున చెరువులలో నీరు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో నీటి శుద్ధి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీశాఖల అధికారులు నిర్లిప్తంగా ఉండరాదని హెచ్చరించారు. అనుబంధ శాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. డయేరియా సోకితే ప్రజలకు కలిగే నష్టంపై అవగాహన కల్పించాలని, అవగాహన కల్పించడంతోనే వ్యాధి వ్యాప్తిని పూర్తిగా నిర్మూలించగలమని ఆయన పలు సూచనలు ఇచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ రవికుమార్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ విద్యాసాగర్, మహిళ, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం యువత వల్లే సాధ్యం

- దేశ భవిషత్తు యువత పై ఆధారపడి ఉంటుంది
- ప్రాణాంతకమైన మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి






బాపట్ల, మేజర్‌న్యూస్: దేశ భవిషత్తు యువత పై ఆధారపడి ఉంటుందని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ విద్యార్థులకు తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా చీరాల పట్టణంలోని ఆర్.జె.ఎస్ కల్యాణమండపంలో జూన్ 26న బుధవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల గురించి చీరాల పట్టణం లోని వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్పీ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, యువతను ఉద్దేశించి జిల్లా ఎస్పీ ప్రసంగిస్తూ ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం అనేది ప్రపంచ దేశాలకు తీవ్రమైన సమస్యగా మారిందన్నారు. అందువలనే ప్రతి సంవత్సరం జూన్ 26 తేదిని అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేఖ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. మాదకద్రవ్యాలకు ఆకర్షితులవుతున్న వారిలో ఎక్కువ శాతం మంది యువత, విద్యార్థులే ఉన్నారన్నారు. ఒక్కసారి మాదకద్రవ్యాలు సేవిస్తే ఏమికాదులే అనే ఆలోచన దోరణిలో ఉండి, వాటిని ఆస్వాదించేందుకు మొదలయ్యే మాదకద్రవ్యాల వినియోగం తుదకు వాటి కి బానిసలుగా మారే స్థితికి చేర్చుతుందన్నారు. ఒక్కసారి వాటికి బానిసలుగా మారిన వారు వాటిని పొందేందుకు దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడి వారి ఉజ్వల భవిషత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదకద్రవ్యాల వాడకం వలన మెదడుపై, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మాదకద్రవ్యాల విక్రయం, అక్రమరవాణా, వినియోగం చట్టప్రకారం నేరమన్నారు. ఈ చర్యలకు పాల్పడితే 10 నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధింపబడే అవకాశం ఉంటుందన్నారు. దేశ భవిషత్తు యువత, విద్యార్థులపై ఆధాాపడి ఉంటుందని, విద్యార్థుల ఉజ్వల భవిషత్తును దృష్టిలో ఉంచుకొని మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమము నిర్వహించడం జరిగిందన్నారు. కావున యువత మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని, ఎప్పుడు మంచి వాతావరణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎవరైన మాదకద్రవ్యాలకు బానిసలై ఉంటే, వారిని ఆ ఉబిలోనుండి బయటకు తీసుకువచ్చేందుకు పోలీస్ శాఖ సహాయం చేస్తుందన్నారు. ఎక్కడైనా, ఎవరైనా మాదకద్రవ్యాలను కలిగి ఉన్న, విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి లేదా ఎస్పీ బాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333813228 కు, యస్.ఇ.బి టోల్ ఫ్రీ నెంబర్ 14500 కు కాల్ చేసి సమాచారం అందించాలని, సంఘంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.అనంతరం విద్యార్థుల చేత డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని, డ్రగ్స్ ను దరి చేరనీయమని, ఎవరైనా డ్రగ్స్ వాడుతుంటే ఊరుకోమని, డ్రగ్స్ లేని సమాజాన్ని స్థాపిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించినారు.ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ బి.ప్రసాద్, డిసీఐసీ కన్వీనర్ దాసరి ఇమ్మాని యల్, న్యాయవాదులు శ్రీకాంత్, భానుప్రకాష్ లు, వివిధ కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణుక అంకమ్మతల్లి కొలుపులు ప్రారంభం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఎం విరాజుపాలెం పి ట్ల వారి ఇలవేల్పు రేణుక అంకమ్మతల్లి కొలుపులు బుధ వారం ప్రారంభమైనాయి.కొలుపులు సందర్భంగా శ్రీ రేణుక అంకమ్మ అమ్మవారికి సముద్ర స్నానాలు చేయిం చారు. ప్రత్యేక పూజలు అనంతరం గ్రామంలో సంబ రాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, పిట్ల వసంతరెడ్డి, ఎర్ర శ్రీనివా సరెడ్డి, బాలిరెడ్డి ,పయనం శ్రీనివాసరెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

## పాతాళ నాగేశ్వర స్వామి దేవాలయంలో మొక్కలు నాటిన బీజేపీ బృందం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అమ్మ కోసం-ఒక చెట్టు కార్య క్రమంలో బిజెపి నాయకులు గిద్దలూరు పాతాళ నాగేశ్వర స్వామి దేవాలయం నందు గిద్దలూరు బిజెపి నాయకులు గిద్దలూరు మాజీ జెడ్పిటిసి బిజెపి నాయకురాలు పిడతల సరస్వతి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడ తల రమేష్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదే కుల బాదుల్లా, గిద్దలూరు ఓబీసీ మోర్చా టౌన్ అధ్యక్షు డు కొప్పుల నర్సింహులు, గిద్దలూరు రూలర్ ఓబీసీ మో ర్చా ప్రధాన కార్యదర్శి వర్ర ఆంజనేయులు పాల్గొన్నారు.

## బాదం శేఖర్‌కి బీజేపీ నాయకులు సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జాతీయ పార్టీ ,రాష్ట్ర పార్టీ,జిల్లా పార్టీ ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణ నివాసికి1975 జూన్ 25న భారత ప్రజాస్వామ్యానికి చీకటి రోజు ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వమ్యాన్ని తుంగలో తొక్కిన సందర్భంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎమర్జెన్సీ వ్యతిరెకంగా పనిచేసిన జాతీయవాది బాదం శేఖర్‌ని కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్, సీనియర్ నాయకులు బాదం శేఖర్, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్.కాసులు, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ ఉపా ధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ ఉపాధ్యక్షులు ఎం.రమణ పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి పంచాయితీ పరిధిలోని మేకలవారి పాలెం అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు. సాల్వేషన్ ఆర్మీ ప్రాథమిక పాఠ శాల విద్యార్థులు 50 మంది కి వీరాస్వామి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్.జి. వందనం ఆధ్వర్యంలో ఎంపీడీవో నేతా జీ చేతుల మీదుగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో సి ఓ. ఏసుబాబు. వెంకటేశ్వరమ్మ . ధనుష్ తేజ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితిని వ్యతిరేకించిన వీరులకు వందనం: మండవ రామకృష్ణ






బాపట్ల, మేజర్‌న్యూస్: ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం 1975 న జూన్ 25 వ తేదీన అప్పటి భారత దేశ ప్రధాని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇందిరాగాంధీ తన ప్రధాని పదవిని కాపాడుకోవడానికి అప్పటి కీలుబొమ్మ రాష్ట్రపతి ఫకృద్దీన్ అహమ్మద్ ద్వారా అత్యంత చీకటి చట్టం అయిన అత్యయిక ఎమర్జెన్సీ చట్టం ను దేశ ప్రజలపై విధించారు. ఈ చట్టం ద్వారా ప్రజలకు వున్న ప్రాథమిక హక్కులను హరించి అనేక మంది దేశ భక్తులను, ఉద్యమకారులను జైలులో పెట్టీ అత్యంత క్రూరంగా అణిచివేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ను కూడా నిషేధించడం జరిగింది. లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ వంటివారు ప్రభుత్వా నికి వ్యతిరేకంగా ఉద్యమం ఉవ్వెత్తున నిర్వహించి తప్పనిసరి పరిస్థితులలో ఎమర్జెన్సీ ఎత్తివేయడం జరిగింది. తదుపరి జరిగిన ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలైంది. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ కాలంలో జైలుపాలైన వారిని గుర్తించి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సన్మాణించు కుని ఆనాటి చీకటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ బాపట్ల టౌన్ హాలు నందు ఎమర్జెన్సీ వ్యతిరేక దినం ను నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మువ్వల వెంకట రమణ, పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్, సన్మాన గ్రహీతలు మంతెన కృష్ణం రాజు, మంతెన నాగరాజు, మంతెన గంగాధర రాజు, నరసింహమూర్తి రాజు, వల్లూరు పార్థసారథి, నాయకులు బాబూ నాగేంద్ర, కామరాజుగడ్డ శ్రీనివాస్,నాళం నరేష్ , నటరాజన్, మువ్వల శ్రీనివాసులు, బాల నారాయణ, బూర్లె రత్తయ్య, గుండ్రెడ్డి శ్రీహరి,సుగ్గుణ గణేష్, కర్లపాలెం, బాపట్ల రూరల్ పిట్టల వాని పాలెం మం డల అధ్యక్షులు సాంబశివ రెడ్డి, కొమ్మినేని సూర్య నారాయణ, తోటకూర శ్రీనివాసరాజు, కొక్కిలి గడ్డ శ్రీని వాస రాజు, జగన్నాథ శాస్త్రి, పరిమి సాయి, కొత్రా రామ కృష్ణ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అరివేముల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల కేంద్రమైన సి.యస్.పురం పట్టణానికి చెందిన విశ్రాంత ఆర్టీసీ డ్రైవర్ దివంగత బోయినమాలకొండయ్య జ్ఞాపకార్థం కుమారుడు బోయిన రాయుడు ఆర్థిక సహకారంతో సమకూర్చిన నోటుబుక్స్, స్టడీ మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల కు అందజేసిన అనంతరం పలువురు మాట్లాడుతూ విద్యా భివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని సమాజసే వలలో గ్రామాభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంక్షే మానికి ఆర్థికంగా స్థిరపడిన ప్రతిఒక్కరు ముందుకు రావా లని ఈసందర్భంగా విద్యార్థులు బాగాచదువుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని తెలిపి దాత బోయినరాయుడుకు పాఠశాల తరపున గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు వహీద్, పియంసి చైర్మన్ షేక్ మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## శివుని వేషాధారణలో మండవ ఆంజనేయులు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ని సీతారాంపురం గ్రామ కాపురస్తుడు మండవ ఆంజనేయులు పరిసర ప్రాంత గ్రామాల్లో ప్రజలకు తెలియని వారు లేరు. మండవ ఆంజనేయులు పరిసర గ్రామాల్లో జరుగు తిరునాళ్లు, దేవుని కార్యక్రమాల్లో దేవుళ్ళ ప్రతిరూపాల వేష ధారణలతో భక్తులకు మంచి ఆనం దాన్ని కలిగిస్తాడు. మంగళవారం రాత్రి జరిగిన శివపార్వతుల కళ్యాణం సంద ర్భంగా శివుని వేషధారణ వేసి భక్తజను లను పరవశింప చేశాడు. ఆంజనే యులు సుమారు 15 సంవత్సరముల నుండి ఇలా దేవుళ్ళ ప్రతిరూపాల వేష ధారణలో తన సొంత ఖర్చులతో వేషధారణకు అయ్యే ఖర్చును ఆయనే భరించి కార్యక్రమాల్లో పాల్గొంటాడు. ఈ సందర్భంగా మండవ ఆంజనే యులు గారిని కలువుగా ఈ ఆలోచన భగవంతుడు నాకు నా పూర్వజన్మ సుకృత ఫలితముగా వరముగా ప్రసాది ంచాడని నా శేష జీవితములో భగవం తుడు నాకు వేషధారణలు వేయుటకు తగిన సంకల్ప బలము ఇచ్చినచో జీవిత ము చివరి వరకు ఇలా వేషధారణలు వేయించు ఆ భగవంతుడి సన్నిధికి వెళ్లాలని ఆయన అన్నారు. ఆంజనే యులు మంచి ఆయురారోగ్యాలు కలిగి, ఇలాగే అన్ని దేవుళ్ళ ప్రతిరూపాల వేషధారణ వేసి భక్తులను పరవశింపజే యాలని భక్తులు కోరుచున్నారు.

# వ్యవసాయ డిప్లొమా కోర్సులకు నోటిఫికేషన్ విడుదల



దర్శి, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహించే వ్యవసాయ డిప్లొమా కోర్సులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు దర్శి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి బుధవారం తెలిపారు. ఈ కోర్సు కోసం దర ఖాస్తు చేసుకొనుటకు 10 వ తరగతి పాస్ అయినవారు తో పాటు ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా దరఖా స్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు చేసుకునే అభ్య ర్థులు 2023 ఆగస్టు 31వ తేది నాటికి 15 నుండి 22 సంవ త్సరాలు మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంగ్లీషు చదివిన వారికి మున్సిపాలిటీ లలో చదివిన వారికి 75-25 నిష్పతిలో సిట్ల కేటాయింపు ఉంటు ందని వివరించారు. డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యు ఏఎన్‌జి ఆర్‌ఏ యు ఏసీ ఇన్ అనే వెబ్ సైట్లో జూన్ 1 వతేది నుండి జూన్ 30వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించబడునని స్థానికు లకు ఎవరికైనా సందేహాలు ఉంటే స్థానిక వ్యవసాయ పరిశో ధన స్థానం, ప్రిన్సిపాల్ సైంటిస్ట్, హెడ్డ దర్శి వ్యవసాయ పాలిటెక్నిక్, దర్శిలో సంప్రదించవల సిందిగా తెలిపారు.

# శ్రీ వీరిశెట్టి జూనియర్ కాలేజి విజయకేతనం



పొదిలి, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ బోర్డు బుధవారం ప్రకటించిన ప్రథమ సంవత్సరం బెటర్ మెంట్ పరీక్షా ఫలి తాలలో ఎంపిసి గ్రూప్ నందు గుంటూరి రమ్య కృష్ణ 464/470, రాష్ట్ర స్థాయి ర్యాంకును మరియు పొదిలి పట్టణ స్థాయిలో ప్రథమ స్థానం సాధించినది , అదేవిధంగా యస్. కె.జి.నజీర భాను 460/470 , కె.రోహిత్ కుమార్ 457/470 సాధించారు . బైపిసి విభాగం లో టి. స్నేహ రెడ్డి 429/440, మరియు సీఈసీ విభాగంలో యస్.వి. పద్మ 466/500, పి.నందిని 459/500 మార్కులను సాధించారు.అత్యదిక మా ర్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల కరస్పా ండెంట్ ఎం.శ్రీనివాసులు, బెల్లంకొండ కళాశాలల అధినేత డా.బెల్లంకొండ శ్రీనివాస్ స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వి. కృష్ణంరాజు , కళా శాల ప్రిన్సిపాల్ యస్. నరసింహరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ పి.శ్రీను మరియు అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగం అరికట్టేందుకు అందరం కలిసి నడుద్దాం: బాపట్ల పోలీస్




బాపట్ల, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేఖ దినోత్స వం సందర్భంగా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదే శాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు సిబ్బంది, విద్యార్థులు, యువతతో కలిసి మాదక ద్రవ్యాల విని యోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కలిగే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, నినా దాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. ముఖ్యమైన కూడళ్ళలో మానవహారంగా ఏర్పడి విద్యార్థుల చేత డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని, డ్రగ్స్ ను దరి చేరనీయమని, ఎవరైనా డ్రగ్స్ వాడుతుంటే ఊరు కోమ ని, డ్రగ్స్ లేని సమాజాన్ని స్థాపిస్తామని ప్రతిజ్ఞ చేయిం చినారు.ప్రజలు, విద్యార్థులు, యువత మాదకద్ర వ్యాల వలన కలిగే దుష్పరిణామాలను దృష్టిలో ఉంచుకొని వాటికి దూరంగా ఉండాలని, మాదకద్ర వ్యాలు సేవిస్తూ వాటి నుండి బయట పడాలి అని భావించే వారు పోలీస్ శాఖను సంప్రదిస్తే వారికి డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్ ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహి స్తామని, ఎవరైన మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న, రవాణా చేస్తున్న, వినియోగిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ 14500కు కాల్ చేసి (లేదా) సంబంధిత పోలీస్ అధికా రులకు సమాచారం అందించడంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఎవరైన మాదకద్ర వ్యాలను వినియోగించిన, విక్రయించిన, రవాణా చేసిన, నిలువ ఉంచిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అడ్వాన్స్ సప్లిమెంటరీ ఇంటర్ ఫలితాలలో శ్రీప్రతిభా విద్యార్థులు సత్తా



ఒంగోలు, మేజర్‌న్యూస్: అడ్వాన్స్ సప్లిమెంటరీ ఇంటర్ ఫలితాలలో శ్రీప్రతిభా విద్యార్థులు జూనియర్ ఇంటర్ యం.పి.సి విభాగంలో 470 మార్కులకు 467 మార్కులతో (స్టేట్ 1వ స్థానం) ఒకరు, 466 మార్కులతో (స్టేట్ 2వ స్థానం) ఒకరు, 465 మార్కులతో (స్టేట్ 3వ స్థానం) ఏడుగురు, 464 మార్కులతో (స్టేట్ 4వ స్థానం) ఎనిమిది మంది, 463 మార్కులతో (స్టేట్ 5వ స్థానం) తొమ్మిది మంది, 462 మార్కులతో (స్టేట్ 6వ స్థానం) ఏడుగురు, 461 మార్కులతో (స్టేట్ 7వ స్థానం) ఆరుగురు, 460 మార్కులతో (స్టేట్ 8వ స్థానం) ఎనిమిది మంది విద్యార్థులు సాధించారు. అదే విధంగా బై.పి.సి విభాగంలో 440 మార్కులకు 433 మార్కులతో (స్టేట్ 5వ స్థానం) సాధించారు. జూనియర్ ఇంటర్ యం.పి.సి విభాగంలో గొర్ల శృతి 467 మార్కులు, చిన్నపరెడ్డి వెంకట త్రిష 466 మార్కులు, బాదం యోగ లక్ష్మి 465 మార్కులు, అట్ల వెంకట ప్రసాద్ 465 మార్కులు, ఎస్. బాలకృష్ణ, 465 మార్కులు, కె.వెంకట కళ్యాణ్ రామ్ 465 మార్కులు, ఎన్.శ్రీమహాలక్ష్మి 465 మార్కులు, నాగినేని లక్ష్మి దీపిక 465 మార్కులు, కె. వెంకట సాయి పూజిత 465 మార్కులు, బైసిపి విభాగంలో వి.హాసిని 433 మార్కులు, డి.స్నేహ రెడ్డి 426 మార్కులు, 464కు పైగా 17 మంది, 436కు పైగా 26 మంది, 462కు పైగా 33 మంది, 461కు పైగా 39 మంది, 460కి పైగా 47 మంది, 450కి పైగా 108 మంది, 440కి పైగా 168 మంది, 430కి పైగా 227మంది, 420కి పైగా 279 మంది, 410కి పైగా 321 మంది, 400కి పైగా 369మంది మార్కులు సాధించారు. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లుగారు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతా రామాంజనేయులు, సి.ఇ.ఓ నల్లూరి జయప్రకాశ్ నారాయణ్ ఈ సంధర్భంగా అభినందనలు తెలియజేశారు.

## సాహు మహారాజ్ జయంతి వేడుకలు



అద్దంకి మేజర్‌న్యూస్: సాహు మహారాజ్ 150వ జయంతి వేడుకలు బిఆర్ అంబేద్కర్ భవన్ లో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మందా జోసఫ్ అధ్యక్షత వహించగా బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి బాబురావు, సిపిఎం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు, మన్నం కోటేశ్వరరావు, మందా ఆనోకు, గద్దల రోషన్ బాబు, మందా రమేష్, యోహాను తదితరులు పాల్గొన్నారు. ముందుగా సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మందా జోసఫ్ మాట్లాడుతూ ఇండియాలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్ ప్రకటించిన వ్యక్తి మొట్టమొదట సాహు మారాజు అని ఆయన పరిపాలనలో అన్ని సెక్టర్ లో కుల దామాస ప్రకారం రిజర్వేషన్లు ఈ వర్గాలకు పంచి అందరికి చదువు చెప్పించారన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగించారనీ, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అందరకు వివరించారనీ అన్నారు. బాల్య వివాహాలను వ్యతిరేకించడం, కులాంతర వివాహం ప్రోత్సహించడం జరిగిందన్నారు. అంబేద్కర్ నాయకత్వంలో అందరూ నడవాలని సభలో చెప్పిన వ్యక్తి సాహు మహారాజు అని అందరూ కూడా కొనియాడారు.

## మాదక ద్రవ్యాల వినియోగం చట్టరీత్య నేరం




అద్దంకి, మేజర్‌న్యూస్: మాదక ద్రవ్యాల వినియోగం చట్టరీత్య నేరం అని, దీని గురించి ప్రజల్లో అవగాహన పెంచుకోవాలని ఎస్ఈబీ సీఐ సైమన్ అన్నారు..అద్దంకిలో మాదక ద్రవ్యవ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో అద్దంకిలో ర్యాలీ,మానవహారం నిర్వహించారు. ఎస్ఐలు నాగరాజు, రత్నకుమారి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి సాగింది. రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వంలోని పెద్దలు సూచించిన విధంగా వంద రోజుల వ్యవధిలో గంజాయి వినియోగాన్ని కూకటివేళ్లతో పెకలించి వేయనున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. దీనికి అనుగుణంగా అద్దంకి పట్టణం, పరిసరాల్లో ఎక్కడైనా మాదక ద్రవ్యాల వినియోగం జరిగినట్లు గుర్తించినట్లయితే వెంటనే పోలీసు,సెబ్ అధికారులకు తెలియజేయాలన్నారు. యువత వీటి బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని మరో ఎస్ఐ రత్నకుమారి వివరించారు. ప్రజలు మాదకద్రవ్యాలు వినియోగానికి దూరంగా ఉన్నపుడు మాత్రమే ఆరోగ్యంగా ఉంటారని సెబ్ అధికారులు అన్నారు.

## కలెక్టర్‌ను సత్కరించిన విద్యార్థి జేఏసీ బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్: బదిలీపై వెళుతున్న జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌ను విద్యార్థి జేఏసీ రాయపాటి జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. బధవారం ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకృష్ణ, రాము, కరుణాకర్, సూర్య, ప్రకాష్, సాయి, సురేంద్ర తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని నాయక్ వీధిలో ఉన్న మండల పరిషత్ ఉర్దూ పాఠశాల(ఎన్ఎస్) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ ఛైర్మన్ షేక్ ఖాసిం పీరా బుధవారం విద్యార్థిని విద్యార్థులకు పాఠంశ పుస్తకాలను, స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ రుక్సానా, ప్రధానోపాధ్యాయురాలు సాహెరా బేగం, రహమతున్నీసా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.



## నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపడాలి

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలకు కమిషనర్ జెశ్వంత్‌రావు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: వర్షాకాలం రానున్న నేపథ్యంలో నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్నీ ప్రాంతాల్లో పారిశుధ్ధ్య పనులు ముమ్మరం చేయాలని నగర కమిషనర్ జశ్వంత్‌రావు అధికారులకు ఆదేశించారు. బుధవారం ఆయన ఛాంబర్‌లో ఇంజనీరింగ్ సెక్షన్, శానిటేషన్ సెక్షన్ వారితో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో ప్రజలకు అంటు వ్యాధులు వచ్చు అవకాశం ఉన్నందున, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పైపు లీకేజీలను అరికట్టాలి, రోజువారీ నీటి సరఫరాను పర్యవేక్షించాలని, ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా నీటి సరఫరా చేసే విధముగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. వార్డు అమెనిటీస్ సెక్రెటరీల ద్వారా రెసిడ్యుల్ క్లోరిన్ పరీక్షలను సక్రమంగా నిర్వహిస్తూ నీటి నాణ్యతను తనిఖీ చేయించాలని తెలిపారు. నగరంలోని పాట్ హెూల్స్ గుర్తించి, పాట్ హెూల్స్ ప్యాచ్ పనులకు తక్షణమే ఎస్టిమేట్లు సిద్ధం చేసి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. వీధి దీపాలను పర్యవేక్షించి, ఎక్కడైనా లైట్లు వెలగకపోతే తక్షణమే మరమ్మతులు చేయించాలని, వీధి దీపాలు ఆగిపోవడంపై ప్రజల వద్ద నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులను ఆదేశించారు. రాబోవు వర్ష కాలమును దృష్టిలో పెట్టుకుని నగరంలో కాలానుగుణ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు, కాలువల్లో సిల్ట్ తొలిగించుట ప్రతి రోజు తూచాతప్పకుండా నిర్వహించవలెనని శానిటేషన్ సెక్షన్ అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదుల రాకుండా, అసౌకర్యం కలగకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని తెలియచేశారు.

## ప్రకాశం అభివృద్ధిపై కొత్త ప్రభుత్వం శ్రద్ధ చూపాలి

### – సిపిఎం జిల్లా కమిటి డిమాండ్ –



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా అభివృద్ధికి నూతన ప్రభుత్వం దృష్టి సారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, ఒకణాల ఆంజనేయులు సూచించారు. నగరంలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నేతలు పలు విషయాలు మాట్లాడారు. జిల్లాలో నూతనంగా ఎన్నికైన పార్లమెంట్, శాసన సభ్యులకు, జిల్లాకు చెందిన నూతన మంత్రికి సమావేశం అభినందనలు తెలియజేసింది. కొన్ని తక్షణ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సమావేశం విజ్ఞప్తి చేశారు. వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తి, నీటి విడుదల, ప్రాజెక్టుకు నికర జలాలు కేటాయింపు. నిర్వాశితులకు పునరావాస ప్యాకేజి చెల్లించాలన్నారు. త్వ ఇంజనీరింగ్ కాలేజిని ఏర్పాటు. ప్రభుత్వ రంగంలో బిఇది, పాలిటెక్స్, ఐటిఐలను ప్రారంభించాలన్నారు. జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, జివి కొండారెడ్డి పాల్గొన్నారు.

## భవిత కేంద్రం ఉపాధ్యాయుల పనితీరు అభినందనీయం



అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి భవిత కేంద్రం ఉపాధ్యాయుల పనితీరు అభినందనీయమని జిల్లా ఐ.ఈ. కో.ఆర్డినేటర్ మట్టా జ్యోత్స్న అన్నారు. అద్దంకి భవిత కేంద్రంలో శిక్షణ పొందినటువంటి ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులు గత సంవత్సరం 2023-2024లో కోడూరి జాయ్ హదస్సా,(బుద్ధి మాంద్యత) ఉన్నత పాఠశాల గురకాయపాలెం నందు 10వ తరగతిలో ప్రథమ శ్రేణిలోను, పందిరి ప్రశాంత్ (వినికిడిలోపం) తిమ్మాయిపాలెం ఉన్నత పాఠశాలలోను ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. జిల్లా ఐ.ఈ. కో.ఆర్డినేటర్ మట్టా జ్యోత్స్న అధ్యక్షతన బాపట్లలో జరిగిన కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ శ్రేణులలో ఉత్తీర్ణత సాధించిన వీరిద్దరు విద్యార్థులకు కో-ఆర్డినేటర్‌లు జ్యోత్స్న, యమ్ .వెంకట సుధాకరరావు చేతుల మీదుగా మెమోంటోలు(షీల్డ్) అందించి వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగినది. జ్యోత్స్న మాట్లాడుతూ అద్దంకి భవిత కేంద్రం ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు,పాలపర్తి యోనాను ప్రత్యేకంగా అభినందించారు. ప్రథమ, ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి,జిల్లా అధికారుల చేతుల మీదుగా మెమోంటోలు అందుకున్న ఇద్దరు విద్యార్థులకు అద్దంకి మండల విద్యాశాఖాధికారులు డి.గంగాధరరావు, బి.సుధాకరరావు అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఐ.ఈ. ఆర్.టీ ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయులు చౌడయ్యకు డాక్టరేట్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఆచార్య రంగ విశ్వవిద్యాలయ వ్యాయామ విద్యా శాస్త్ర పరిశోధకులు మాఖం చౌడయ్యకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రీసెర్చ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి చేతుల మీదుగా చేతుల మీదుగా మాఖం చౌడయ్యకు డాక్టరేట్ పట్టాను డాక్టర్ పి. కిరణ్మయి అందజేసినట్లు చౌడయ్య తెలిపారు. విద్యార్థులు ఖోఖో వంటి ఆటలోనూ పరుగుల్లోను విద్యార్థులు తెలుసుకోవాల్సిన మెలకువలను గురించి పరిశోధించి ఓ పరిశోధన గ్రంధాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినట్లు చౌడయ్య తెలిపారు. ఈ పరిశోధనకు పి.జాన్సన్, డాక్టర్ పి.రాజు అనువారు చౌడయ్యకు పర్యవేక్షకులుగా సహకరించాలని దీంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్‌ను అందజేసి సన్మానం చేసినట్లు ఆయన తెలిపారు.

# మంత్రులు స్వామి, అచ్చెన్నాయుడ్నీ కలిసిన గోరంట్ల రవికుమార్




ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రులు డా. డోల బాల వీరాంజనేయస్వామి, అచ్చెన్నాయుడ్నీ శ్రీ హర్షిణీ విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవి కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమ, గ్రామ సచివాలయ, వాలంటీర్ల శాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన డా. డోల బాలవీరాంజనేయ స్వామికి కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడ్నీ ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో ఘనంగా సత్కరించారు.




# మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గ్రామ వాలంటీర్లు మరియు సచివాలయాల శాఖ మంత్రిగా సచివాల యంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, గనులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్రను సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైసిపి అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవు




కోట్ల ప్రజాధనంతో అక్రమ భవనాలు నిర్మించారు

గత ప్రభుత్వంలో అభివృద్ధి మరిచారు..భవనాలు నిర్మించారు

బాపట్ల వైసిపి కార్యాలయానికి అధికారులు నోటీసులు ఇచ్చారు

బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు

బాపట్ల, మేజర్‌న్యూస్: వైసిపి జిల్లా పార్టీ కార్యాలయం అనధికారిక నిర్మాణం పై మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బుధవారం బాపట్ల పట్టణం టీచర్స్ కాలనీ వద్ద ఉన్న జిల్లా వైసీపీ కార్యాలయాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. నిర్మాణ పనులు అన్ని పరిశీలించి వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి లేక అద్వాన స్థితిలో ఉంటే ప్రభుత్వ సొమ్ముతో పార్టీ కార్యాలయాలను అనాధికారికంగా నిర్మించారని ఆరోపించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో వైసిపి కార్యాలయాల అనాధికారిక నిర్మాణాల విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను అడ్డంపెట్టుకుని జిల్లా పార్టీ కార్యాలయాలకు స్థలాలు కోసం ఎకరం,రెండు ఎకరాల స్థలాలు తీసుకున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి కార్యాలయాలకు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని, ప్రకాశం జిల్లా మినహా రాష్ట్రంలో ఎక్కడ వీటి నిర్మాణాలకు అనుమతులు లేవన్నారు. కొన్ని జిల్లాలలో భవన నిర్మాణాల కోసం అనుమతులు చేశారే కానీ వాటికి అనుమతులు రాలేదన్నారు.ప్రజాస్వామ్యంలో చిన్న గృహం నిర్మించిన, నిర్మాణ పనులకు తప్పనిసరిగా అనుమతులు మంజూరు పొందాలని, అనుమతులు లేకుండా నిర్మిస్తే వాటిపై చర్యలు తీసుకునే అధికారం సంబంధితశాఖ అధికారులకు ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని అధికారం ఉందని అడ్డదిడ్డంగా అనుమతులు లేకుండా భవనాలను నిర్మించారని వివరించారు. ప్రభుత్వ ధనాన్ని కోట్ల రూపాయలు కొల్లగొట్టి ప్యాలెస్ లాంటి భవనాలు నిర్మించారని ఆరోపించారు.బాపట్ల ఆర్టీసీకి చెందిన భూమిలో వైసిపి కార్యాలయంకు భూమి పూజ చేసే సమయంలో ఆర్టిసి అధికారులు అడ్డుకొని వైసీపీ శ్రేణులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సందర్భంలో భూమి వైసీపీ కార్యాలయంకు సంబంధించిందని, తమ పైనే ఫిర్యాదు చేస్తారా అని అప్పటి ఆర్టీసీ డిఎం ను బదిలీ చేసిన వైనం అందరికీ తెలిసిన విషయం అన్నారు.అక్రమ నిర్మాణాలు చేపట్టిన భావనలును కులగొట్టల, లేదా ఏదైనా ప్రభుత్వ కార్యాలయాలకు ఇవ్వాల నేది త్వరలో తెలుస్తుందని చెప్పారు. వైసిపి అక్రమ నిర్మాణాలపై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఇప్పటికె అక్రమ నిర్మాణ పనులకు సంబంధించి మున్సిపల్ కార్యాలయం నుంచి నోటీసులు కూడా ఇచ్చారని, న్యాయ పరంగా ముందుకు వెళ్ళి ఎం చేయాలో ఆలోచన చేస్తామని పేర్కొన్నారు.వైసిపి అక్రమ నిర్మాణాలపై తెదేపా నేతలు మాట్లాడుతుంటే తెదేపా కేంద్ర పార్టీ కార్యాలయంకు అనుమతులు లేవని వైసిపి నేతలు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంకు సిఆర్డిఏ అధికారుల నుండి అనుమతులు తీసుకొని నిర్మాణం చేపట్టారని,గతంలో వైసిపి నాయకులు తెదేపా కేంద్ర పార్టీ కార్యాలయం నిర్మాణాన్ని కులగొట్టలని సుప్రీం కోర్టుకు కూడా వెళ్లారాన్నారు.అన్ని అనుమతులు ఉండటంతో ఎం చేయాలో తెలియక వెనక్కి తగ్గారని చెప్పారు.

# మంత్రి అచ్చం నాయుడును కలిసిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి అభివృద్ధికి భవిష్యత్‌కి మార్గదర్శి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చం నాయుడు అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సీనియర్ టిడిపి నాయకులు రాష్ట్ర పార్టీ మాజీ అధ్యక్షులు కింజరపు అచ్చంనాయుడుని దర్శి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమినేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్‌సాగర్‌లు మర్యాదపూర్వకంగా కలుసుకొని మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఏపీ సచివాలయంలో బుధవారం అచ్చంనాయుడుతో కొద్దిసేపు సమావేశమయ్యారు. దర్శి అభివృద్ధికి భవిష్యత్తు డాక్టర్ లక్ష్మి అని అచ్చం నాయుడు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. దర్శిలో పార్టీని పునర్నిర్మించి పట్టు సాధించాలని కోరారు. అటు ప్రభుత్వం ఇటు పార్టీ లక్ష్మీకే అండగా ఉంటుందని దర్శి అభివృద్ధికి ముందుండి పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి అచ్చంనాయుడుకి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సోదరిగా నన్ను ఆదరించి అభిమానించి అండగా ఉన్నందుకు దర్శి అభివృద్ధికి సహకరిస్తామని మాట ఇవ్వడం నాకెంతో ఆనందంగా ఉందని లక్ష్మి తెలిపారు. దర్శి అభివృద్ధిలో ప్రణాళిక బద్ధంగా రైతులకు మేలు చేసే విధంగా సాగునీటికి శాశ్వత పరిష్కారాన్ని చూపేందుకు రైతుల కష్టాలను తీర్చేందుకు అనుభవజ్ఞులైన అచ్చంనాయుడు రాష్ట్రంలో రైతులకు ముఖ్యంగా దర్శి ప్రాంత అభివృద్ధికి ఎంతో మేలు చేస్తారని ఆశిస్తూ ఆయన సహకారానికి మరొకసారి కృతజ్ఞతలు తెలిపారు.



# మంత్రి గొట్టిపాటికి నందిగామ ఎమ్మెల్యే అభినందనలు

అద్దంకి మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ను నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య బుధ వారం మర్యాద పూర్వ కంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభి నందనలు తెలిపారు.

# ప్రకాశం భవనంలో ఆధునీకరణ పనులు

## శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా పరిపాలనా కేంద్రమైన ప్రకాశం భవనంలో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునీకరణ పనులు చేపట్టినట్లు కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ చెప్పారు. వీటికి సంబంధించిన శిలా ఫలకాన్ని బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రకాశం భవనానికి వచ్చే సందర్శకులు, ప్రజల సంఖ్య తగ్గినందున గ్రానైట్తో ఫ్లోరింగ్, విద్యుత్ వైర్ల మార్పిడి, మెట్ల రైలింగ్, ల్యాండింగ్, రంగులు వేసే పనులు, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్ల ఛాంబర్ల మరమ్మతు పనులను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, ఈ పనులను పర్యవేక్షించిన ఏ.పి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబు, పబ్లిక్ హెల్త్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విలేజి క్లినిక్, రైతు భరోసా కేంద్రాలు సందర్శన



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని సిద్ధవరం గ్రామంలో గల సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్కులను మార్కాపురం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ పివి కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో గల సమస్యలను సంబంధిత అధికారులు ఆయన దృష్టికి తీసుకురాగా సచివాలయం రైతు భరోసా కేంద్రం విలేజ్ క్లినిక్‌లో గల తాగునీటికి మరియు వాడుకునే నీటికి గల సమస్యలను వెనువెంటనే తీరే విధంగా కృషి చేస్తానని కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ చౌదరి పాల్గొన్నారు.

## అంతర్జాతీయ డ్రగ్స్ నిరోధక దినోత్సవం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ డ్రగ్స్ నిరోధక దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణం లోని రైల్వేస్టేషన్ రోడ్డు మీదుగా రాచర్ల గేట్ సెంటర్ వరకు గిద్దలూరు సెబ్ సిఐ కొండారెడ్డి, గిద్దలూరు రూరల్ సీఐ దాసరి ప్రసాద్ ఆధ్వర్యంలో యన్‌సిసి విద్యార్థులు, సాయి చైతన్య కాలేజ్ విద్యార్థినులతో రోడ్డు షో నిర్వహించారు. అనంతరం రాచర్ల గేట్ సెంటర్‌లో మానవ హారం నిర్వహించిన విద్యార్థులతో సెబ్ సీఐ కొండారెడ్డి సే నో డ్రగ్స్ నినాదాలు చేయించి, డ్రగ్స్ వాడకూడదని విద్యార్థులలతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ఎదగాలని మాదకద్రవ్యాలా జోలికి వెళ్లొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సెబ్ సీఐ కొండారెడ్డి, గిద్దలూరు రూరల్ సీఐ దాసరి ప్రసాద్, యస్ఐ వెంకటేశ్వరరావు, ఏయస్ఐ రంగయ్య, గిద్దలూరు పోలీస్, ఎక్సైజ్ పోలీస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పుల్లరిపాలెం గ్రామంలో రైతులకు సాయిల్ హెల్త్ కార్డు గురించి అవగాహన కల్పించి భూసార పరీక్షల వల్ల నేలలోని పోషక విలువలను తెలుసుకొని అధిక పరిమాణంలో వాడే ఎరువులను తక్కువుగా వాడుకొని రైతులు ఖర్చు తగ్గించుకునే విధంగా సూచనలు చెయ్యడం జరిగింది. అదే విధంగా కౌలు రైతులకు వుపయోగకరమైన పంట సాగుదారుల హక్కు పత్రం సీసీఆర్‌సి కార్డులను అర్హులైన రైతులకు అందజేయువిధంగా విఏఏ విఆర్‌ఓలకు సూచనలు చేసి ఇప్పటి వరకు ఇచ్చిన సీసీఆర్ సి కార్డ్‌లను తనిఖి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్, విఏఏ సాంబశివరావు, వీఆర్వో కృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం



పామూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని విద్యార్థులంతా బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణిం చాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగు తుందన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్యను సత్యమే పరిష్క రిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, వీరభద్రా పురం సర్పంచ్ పువ్వాడి జయమ్మ, పువ్వాడి రామారావు, యారవ శ్రీనివాసులు, గొడుగులూరి కిరణ్, బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, బైరెడ్డి జయరా మిరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి, షేక్. గౌస్ బాషా, అసుమల్లి ప్రభాకర్ చౌదరి, మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, మోరుబోయిన గంగరాజు యాదవ్, దయండే శివశంకర్, కస్తూరిబా గాంధీ పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: గౌడ కులానికి చెందిన విద్యార్థులకు పదో తరగతిలో 2023- 24 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సిలో 500 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థులకు ప్రకాశం జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 30వ తేది ఆదివారం బాలాజీ రావుపేటలోని లావు బాలగంగాధరరావు భవనములో గాంధీ పార్క్ వద్ద ప్రతిభ అవార్డులు కార్యక్రమాన్ని నిర్వహించబడును. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పదవ తరగతి లో500 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు మార్కుల మెమో. క్యాస్ట్ సర్టిఫికెట్లు ఈనెల 28వ తేది లోపు దిగువ తెలిపిన నెంబర్లకు వాట్సఅప్ ద్వారా పంపి పేరు నమోదు చేసుకోవలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తాత వెంకటేశ్వర్లు ఫోన్ నెంబర్ 9948160110 అసోసియేట్ ప్రెసిడెంటు కీర్తి వెంకట గురవయ్య ఫోన్ నెంబర్ 6281658858 ఈ కార్యక్రమానికి విద్యార్థులు జిల్లా గౌడ కమిటీ సభ్యులు, గౌడ ప్రతినిధులు బంధువులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# యువతను తల్లిదండ్రులకు అప్పగింత

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్‌సిపిసిఆర్ గైడ్ లెన్స్ ప్రకారం పాన్ ఇండియా భాగంగా ప్రత్యేక రెస్క్యూ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లా ప్రాంతంలో రెస్క్యూ నిర్వహిస్తున్న సమయంలో బాతులు మేపుతూన్న వాళ్ల దగ్గర తనిఖీ నిర్వహించగా మైనర్ బాలిక కామంచి కవిత వయసు 16 సంవత్సరాలు రెస్క్యూ చేసి విచారణ చేయగా మా మామయ్య వాళ్ళ దగ్గర ఉంటూ బాతులు మేపుతున్నానని, మాది ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం సుందర్ నగర్ అని మా నాన్న కామంచి సప్తగిరి, అమ్మ కామంచి ప్రభావతి అని తెలియపరచి, నేను చిన్నప్పటినుండి చదువుకోలేదని మా మామయ్య వాళ్ళ దగ్గర ఉంటూ నేను బాతులు మేపుచున్నానని తెలియపరచడమైనది. తదుపరి ములుగు జిల్లా జిల్లా బాలల సంరక్షణ విభాగం వారు జిల్లా బాలల సంక్షేమ కమిటీ ములుగు జిల్లా వారి ముందు హాజరు పరచగా కామంచి కవితను రక్షణ, సంరక్షణ నిమిత్తం బాలసదనం నందు ఆశ్రయం కల్పించారు. తదుపరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ వారు కామంచి కవిత విషయంను తల్లిదండ్రులతో చరవాణి ద్వారా విచారణ అనంతరం జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ వేము. రామాంజనేయులు ప్రకాశం జిల్లా వారి సూచనలుతో వారు ట్రాన్స్ఫర్ చేసియున్నారు. బుధవారం జిల్లా బాలల సంక్షేమ కమిటీ ముందు హాజరపరచి తదుపరి కేసు పున పరిశీలన చేసి వారి తల్లిదండ్రులను సిడబ్ల్యూసీ వారి ముందు హాజరుపరచగా సిడబ్ల్యుసి వారు విచారణలో మాకు ముగ్గురు సంతానమని రెండో సంతానమైన కామంచి కవిత వయస్సు 16 సంవత్సరాలు మా కుమార్తెకు చిన్నప్పటి నుంచి చదువుకోలేదని వారి కుమార్తెగా జిల్లా బాలల సంక్షేమ కమిటీ వారు నిర్ధారించి చైర్పర్సన్ వేము.రామాంజనే యులు, కమిటీ సభ్యులు కె.సుమన, టి.శివశంకర్ వారి తల్లిదండ్రులకు, వారి గ్రామ పెద్దల సమక్షంలో బాలికను కామంచి కవితను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. రక్షణ సంరక్షణ భాద్యతలు తీసుకొని పిల్లలను పనిలో పెట్టకూడదని తల్లిదండ్రులకు వివరించారు. ఆలా వారి గ్రామాలలో బడి మానేసి పనులుకు వేళ్లే వారి వివరాలు తెలపమని కోరారు. ఈ కార్యక్రమంలో బాలసదనం సూపరింటెండెంట్ డి.జీవిత, కె.శేఖర్ బాబు, బాలల సంరక్షణ అధికారి (ఇన్స్టిట్యూషనల్ కేర్) వారు పాల్గొన్నారు.



# ఘనంగా ఆర్ కె టిఫెన్ సెంటర్ ప్రారంభం



పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పవర్ ఆఫీసు వీధిలో బుధవారం ఆర్.కె టిఫెన్ సెంటర్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి గునుపూడి భాస్కర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు రాజకీయ ప్రజాప్రతినిధులు పాల్గొని నిర్వాహకులు ఓబులశెట్టి రాధాకృష్ణ, బివి నాగార్జునకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలో మునుపెన్నడూ లేని విధంగా కేవలం ఇడ్లీ, దోశ లోనే పలు రకాల వెరైటీలను అందించేందుకు ఏర్పాటు చేసిన ఆరె క్ టిఫెన్స్ అనతి కాలంలోనే ప్రజల మన్ననలు అందుకుని వారికి మంచి రుచికరమైన, నాణ్యమైన వంటకాలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, ముస్లిం మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లిఖార్జున, మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ ఇమాంసా, టీడీపీ లీగల్ సెల్ రాష్ట్రకార్యదర్శి ఎస్ ఎం భాష, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు సాయి రాజేశ్వరరావు, క్లాస్ ఒన్ కాంట్రాక్టర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, శివాలయం కమిటీ మాజీ ఛైర్మన్ యక్కలి శేషగిరిరావు, రోటి యస్థాన్, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు, మాజీ శివాలయం కమిటీ మెంబర్ సోమిశెట్టి చిరంజీవి, టీడీపీ మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, న్యాయవాది స్వర్ణ వెంకటేశ్వర్లు, పందిటి మురళీ, పొదిలి ఎస్ఐ జి కోటయ్య, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతీరావు, డిఆర్‌సిసి మాజీ మెంబర్ ఎంఎన్‌రెడ్డి, గోపినాధుడు, ఉబ్బా అశోక్, చంటి యాదవ్, ఇతర నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు , మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ధ్వజమెత్తిన ఆకుపాటి

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పలు ప్రజా సమస్యలపై అధికారులపై పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ ధ్వజమెత్తారు. 167బి హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం నేటికీ అందలేదని, మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు.29 రెవెన్యూ గ్రామాలు డిజిటల్ సర్వే చేసేందుకు ఉపయోగించే రోవర్స్ కొరత ఏర్పడినందువల్ల సకాలంలో భూముల కొలతలు చేయలేక రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. జీరో ఖాతాలుగా ఉన్న వాటిని పునరుద్ధరించాలన్నారు. జిరో ఖాతాలలో ఉన్న ఆరువేల మంది రైతులకు అన్నదాత సుఖీభవ కు అర్హులవుతారన్నారు. అంకాలమ్మ వీధిలోని బాల సుబ్బయ్య నగర్ లో ప్రాథమిక పాఠశాల భవనం నిర్మాణం చివరి దశలో ఆగిందని ప్రస్తుతం ప్రైవేటు అద్దె భవనంలో పాఠశాల నిర్వహణ జరుగుతుందని అందువల్ల విద్యార్థులకు పూర్తి సౌకర్యాలు అందడం లేదని త్వరగా పాఠశాల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. మయూరి లాడ్జి వద్ద నుండి విరాట్ నగర్ 565 హైవే వరకు డబల్ రోడ్డు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గతంలో ఈ రోడ్‌లో ఎన్నో ప్రమాదాలు జరిగాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి డబల్ రోడ్డు వేయాలన్నారు. ఆకుపాటి వెంకటేష్ లేవనెత్తిన పలు సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. అధికారులు గత వైసీపీ పాలనలో లాగా వ్యవహరిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి: ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని గురవాజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది 10 వతరగతి పరీక్షలలో 500 మార్కులు పైగా సాధించిన 7 మంది విద్యార్థులకు నాదెళ్ల తిరుపతిరావు ఆర్థిక సహకారంతో ఒక్కొక్క విద్యార్థికి 10 వేలు రూపాయలు వంతున ప్రతిభా పురస్కారాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు పాఠశాలల్లో రుచికరమైన భోజనం తోపాటు పుస్తకాలు, బ్యాగులు, బూట్లు అందజే స్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యార్థులకు ప్రతిభా పురస్కారాన్ని అందజేసిన దాత నాదెళ్ల తిరుపతిరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ చంద్రమౌళి, ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, డిఎస్పీ ఆర్ రామరాజు, సీఐ డి.వెంకటేశ్వరరావు, టీడీపి నాయకులు బేరి పుల్లారెడ్డి, ఎమ్.చెంచిరెడ్డి, యడవల్లి శ్రీనివాసులురెడ్డి, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, కె.సత్యం, బాలు ఓబుల రెడ్డి పాల్గొన్నారు.

# కెజిబివి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: కేజీబీవీలో పనిచేసే ఒప్పంద ఉపాధ్యాయినులు బాండ్లు ఇవ్వడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాళ్ళ బాండ్ల సమస్యలు సరళతరం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కనిగిరి మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి రాజ్ కుమార్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్లను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలకు విఘాతముగా మారిన 117 జీవో రద్దు చేయాలని, ప్రతి హై స్కూల్లో ప్రధానో పాధ్యాయుల పోస్టు ఇవ్వాలని కోరారు.

# ఆదర్శనీయుడు దశరథ రామయ్య: మాజీ శాసనసభ్యుడు కరణం బలరామకృష్ణమూర్తి

పంగులూరు, మేజర్‌న్యూస్: ఉన్నత వ్యక్తిత్వంతో ప్రజలకు సేవలందించిన ఆదర్శవంతమైన వాడు బెల్లంకొండ దశరథ రామయ్య అని మాజీ శాసన సభ్యుడు కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. ఆయ న జీవితం అందరికీ ఆదర్శవంతమైందని చెప్పారు. అనారోగ్యంతో ఇటీవల మరణించిన చందలూరు పిఎ సిఎస్ మాజీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెల్లంకొండ దశరథ రామయ్య దశది నకర్మ బుధవారం చందలూరు లోని ఆయన స్వగృహం లో జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు దశరథ రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేసిహెచ్ పున్నయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ,



క్రమశిక్షణ నిజాయితీ గలిగిన దశరథ రామయ్య మరణించటం చాలా బాధాకరంగా ఉందని, చాలా కాలంగా ఆయన తనతో రాజకీయంగా సన్నిహితంగా మెలిగిన సందర్భా లను ఆయన గుర్తు చేసుకున్నారు. ఖో ఖో అసోసి యే షన్ జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేసిన దశరథ రామ య్య క్రీడలను ఎంతో ప్రోత్సహించారని బ్యాడ్మిం టన్ అసోసియేషన్ ప్రతినిధి కరణం పున్నయ్య చౌదరి , ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కుర్ర భాస్కరరావు అన్నారు. దశరథ రామయ్య అజాతశత్రువు అని సిపిఎం సీనియర్ నాయ కులు హనుమంతరావు, పెంట్యాల రాధాకృష్ణ ఆయన వ్యక్తిత్వాన్ని కొని యాడారు . ఈ కార్యక్రమంలో పి డి సి సి బ్యాంకు రిటై ర్డ్ మేనేజర్ మద్దినేని నాగేంద్రప్రసాద్, విశ్రాంత హెచ్ ఎం నార్ని తాతయ్య, రాఘవ రాజు ,కొల్లి సురేంద్ర, పెంట్యాల రామలింగస్వామి, కందిమల్ల నాగే శ్వరరావు, పెంట్యాల సుబ్బారావు ,గుర్రం ఆదిశేకర్, బో రెడ్డి ఓబుల్ రెడ్డి, గొల్లపూడి అంజయ్య, రామాంజనేయులు, కుటుంబ సభ్యులు ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.